# భ్రమపడడం

ఆఁ ఆఁ! నే నొక్కడ్నే ఆలస్యమయ్యా ననమోకు. ఈ యదవ వాన, రోడ్డంతా బురద, ఇక్కడాక్కడా మోకాలు లోతు నీళ్ళు. ఆ వాన దేముడికైనా బుద్ధుండాలి, యీ బస్సులకోసం చూత్తుండేవార్లకైనా బుద్ధుండాలి.

అసలీ రోజుల్లో చుట్టీ తీసుకరావడం నాదే బుద్ధి తక్కువ. వచ్చాను పో, ఈ యదవ మదరా సెవరు రమ్మన్నాడు!

సుట్టుపక్క లెవ్వరూ వున్నట్టు లేదు. ఆశ లేనట్టుంది, బస్సేదైనా వత్తుందా? ఈడ పుట్టి మునిగిపోయేన్ని బస్సు లున్నాయంటారే యదవలు!

నా కన్న యదవలుంటారా! ఎందుకా యెర్రి సినీమాకు పోయింది. బమ్మాండం అంతా కొట్టుకు పోతుందేమోన్నట్టు మద్దాన్నం మూడింటికే పోయానే. ఈ తుప్పల్లేంది! ఆఁ ఆఁ అదుగో అదుగో వత్తున్నదిరా దేముడా. పెద్ద మంగళగిరి తిరనాల రధమల్లే.

అరెరే! యేందాజనం? యెందుకట్టా పరుగెత్తు కొత్తారు? ఇందాకట్నుంచీ ఒక్కరూ లేరే.

ఆగింది బస్సు. ఎక్కబోయినా. డొక్కలో యారో పొడిశారు. యేందిరా అని అటు సూసేసరికి బొంయిమంది బస్సు. ఎక్కే వాళ్ళంతా యెక్కేరు. నా బోటి యదవలంతా వున్నసోటే వున్నాం, పోనే పోయింది.

ఇదా మదరాసు. దీని యమ్మ సిగ్గొయ్య. పెంటపాడ్లో ఈ కట్టాలేం లేవు కదా.

అసలు నేను జాంసీ నుంచి రాడమెందుకు. లచ్చనంగా డబ్బు దస్కం లేకుండా చా దగ్గిర్నుంచి జరిగిపోయేది.

చడేలే! ఏడ్సినట్టే వుంది.

బలే బలే! యారా మనిసి? రోడ్డవతలున్న జనంలోంచి తోసు కొత్తున్నదే. పుట్‌బాలు గనక ఆటగాండ్ల సందుల్లోంచి పోయినట్టూ! సక్కని పిల్ల మాత్రం అవును. నేనూ సక్కనోళ్ళను సాలామందిని సూశాను గాని యీ పిల్ల మా సక్కందని పాంచి రూపా పందెమేత్తా !

సక్కందేందిరా అబ్బాయిగారి సుబ్బాయి—హోరి, ఆ యద విక్కె డెక్కడున్నాడు! కంపెనీలో ఉంటా ననుకుంటున్నా.

సక్కందేంది, అందాల బరిణ. ఆ జుత్తు, ఆ కళ్ళు, అ సేతలో సంచి సూ త్తే మా కంపెనీ కమాండరిడిసి పెడతాడా?

ఏమిరా ఆ నడక. జాతి నడక. అదీ! ఆ పిల్ల, జాతి పిల్ల. అలగా పిల్లగాదు. రెండు రకాలకూ బేద మప్పుడే కనిపెట్టొచ్చు.

ఆయిడకి పుటకుంది. బాగ్యంగూడా వుండి వుండాలి. లేకపోతే ఆ సేతులో సంచెందుకూ? సదువుకున్న పిల్లల్లే వుంది. లేకపోతే కాళ్ళకా జోళ్ళేంది. జోళ్ళంటే జోళ్ళా! కిర్రు కిర్రుమంటా యనుకున్నాయేం, ఉహూఁ! టిక్కు టిక్కు మంటాయి. అన్నప్పుడల్లా ఆ తొడలపైన

సూశావూ--తమసాగా పైకీ కిందికీ ఊగులాడుతాయి. గ్యాపకముందీ— సేల్లసేత్తుండే ఆడదాన్ని, యనక పక్కనుంచి సూ త్తే ఎట్టుంటుందో? అ:! ఆ మాదిరే ఒళ్ళు జల్లు మనిపిత్తుందోయి.

యాఁడ్రా ఆడు. పెద్ద చూటూ బూటూ యేసుకుని యెనకాడితే ఆ జనాన్నే తోసుకుంటూ వత్తుండాడు. ఆడి మీసాలూ ఆడూ — గ్యాపక ముందీ—దొరింటో లాంతరు తుడాడానికి ఇనపకడ్డీ సుట్టూ యేందో బొచ్చుతో వుండేది? ఆ మాదిరుంది ఆడి మీసం.

ఈయెడ ఇటొచ్చింది. ఈయిడ వత్తూ వత్తూనే వుంది, బస్సు రానే వచ్చింది. దాం తుంపతెగా, పోనే పోయింది. ఈయిడ కూడా బస్సుకే కామోసు. యాందో గొనుక్కుంటూ కూసుంది, నా కినపంగ్లా. పెదివుల్ని సూత్తుంటే యేం పెదిమలురా, కాని వరాల పెదిమలు.

ఆడూ వచ్చాడు గామా! ఆయిడ పక్కనే వచ్చి "ఎందుకా డ్యాం బస్సును ఆగమన్లేదో?" అని కసురుకొంటూ విసురుకొంటూ కర్చీపుతో తుడుసుకొంటూ ఆయిడ్నడిగాడు.

నే నూపిరి బిగబట్టాను, సెవులు రిక్కించుకున్నా. అంత జాతిపిల్ల ఆయిడికి సమాదానమిత్తే ఆడింక మొగమెత్త దనుకున్నా. అంత పుటక గలాయిదె బదులు సెప్పిందంటే యెంతోడైనా తోక రెండుకాళ్ళ మద్దా పెట్టుకుని పోవాల్సిందే అనుకుండా. ఊపిరి బిగెట్టుకున్నా, సెవులు రిక్కించి యిన్నా, ఆయిడంది :

" నీకేం తెల్సో నా కంతే తెల్సు యదవ లఁడీకొడుకా! మగ సిరుంటే లగెత్తి అందుకోక పోయావా !"

అంతా మన మాదిరి యూసే, అలగా మాటలే; బస్సాడ్డులే అనుకుని తల వంసుకుని బెమంతాపోయి, నడుత్తూ పోయా.